TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 189 సోమవారం 03-03-2025 పేజీలు : 06 వేల : 05/-


# పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు



**హైదరాబాద్ (మన వెలుగు ) మార్చి 03 :** పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే కొంతమంది ఓర్వలేకపోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి బహిరంగ సభలో పాల్గొన్న సీఎం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రతిపక్షాలపై కూడా విమర్శలు చేశారు. తాను రాజకీయాల్లో రాణించడంలో వనపర్తి పాత్ర ఎంతో ఉందని, వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ" అని రేవంత్ వెల్లడించారు. 22 వేల కోట్ల రుణమాఫీ.. 25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని విమర్శిచారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే 50 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, అందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ. 4500 కోట్ల చెల్లించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కేసీఆర్ హయాంలో డ్వాక్రా సంఘాలు నిర్వీర్యం! స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని అన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు రూ. 1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని, అయినా కూడా స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదే అని సీఎం రేవంత్ ప్రకటించారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశామని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించామని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారని, 10 ఏళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకొచ్చారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడించారు. కేసీఆర్ పదేళ్ల పాటు ఫామ్ హౌస్‌లో పడుకొని ప్రజల గురించి ఆలోచించలేదని సీఎం రేవంత్ విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని, వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా? పదేళ్లలో పాలమూరు ప్రాజెక్ట్‌ను ఎందుకు పూర్తి చేయలేదు? బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ పదేళ్ల పాటు పడావు పెట్టడంతో కుప్పకూలిపోయిందని, ఈ పాపం కేసీఆర్‌ది కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్ల తరలించుకుపోతుంటే గుడ్లప్పగించుకుంటు కేసీఆర్ చూడలేదా? ప్రగతి భనవ్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా? మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు? అని మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు సీఎం రేవంత్.

# ప్రేమకు అడ్డొస్తుందని ప్రియురాలి తల్లిపై ప్రియుడి పైశాచికం





**కరీంనగర్ (మన వెలుగు ) మార్చి 03 :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం సుద్దాలపల్లె గ్రామంలో తమ ప్రేమకు అడ్డొస్తుందని ప్రియురాలు తల్లి చామంతి ప్రేమోన్మాది గొంతు నులిమి హత్య చేయడానికి యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిని అదుపులోకి తీసుకన్న పోలీసులు రిమాండ్‌కు పంపారు. సుద్దాలపల్లె గ్రామానికి చెందిన ఓ యువతికి.. అదే గ్రామానికి చెందిన రాజ్ కుమార్ అనే యువకుడు గత కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారు. తరచూ ఫోన్‌లో మాట్లాడుకోవడం గమనించిన తల్లి చామంతి కూతురును మందలించింది. ఇంకోసారి ఫోన్ మాట్లాడవద్దని హెచ్చరించింది. యువతి తండ్రి పక్షవాతంతో మంచాన పడ్డాడు. కుటుంబ పరిస్థితిని తన కూతురు వివరించి మనసు మార్చేందుకు ప్రయత్నించింది తల్లి. దీంతో ఇంట్లో కుదిర్చిన వివాహానికి ఒప్పుకుంది. మార్చి నెలలోనే మరొకరితో పెళ్లికి సిద్ధమై, వర పూజకు ఏర్పాట్లు చేస్తున్నారు కుటుంబసభ్యులు. ఈ విషయం తెలుసుకున్న రాజ్ కుమార్ తమ ప్రేమకు అడ్డు వస్తుందనే నెపంతో చామంతిని హత్య చేయాలని భావించాడు. బహిరంగంగానే అసభ్య పదజాలంతో దూషిస్తూ తీవ్రంగా కొట్టి గొంతు నులిమి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. రాజ్ కుమార్ ఇరుగుపొరుగు చూసి అడ్డుకోవడంతో బాధితురాలు బతికి బయటపడింది. తీవ్ర గాయాలపాలైన బాధితురాలిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు స్థానికులు. కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిని పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వి శేఖర్ తెలిపారు. మహిళపై దాడికి దిగిన వ్యక్తిని కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం చామంతి కోలుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇకపై చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఆర్టీసీ బస్సుల్లో తిరగొచ్చు



**హైదరాబాద్ (మన వెలుగు ) మార్చి 03 :** ఆర్టీసీ బస్సుల్లో కొంత మంది కండక్టర్ దగ్గర టికెట్ తీసుకున్నప్పుడు చిల్లర సమస్య రావడం సర్వ సాధారణం. ఎవరైనా బస్సు ఎక్కి పెద్ద నోటు ఇస్తే.. చిల్లర లేక గొడవపడటం, ఏకంగా బస్సులోంచి దింపడం లాంటి ఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో కండక్టర్స్ చిల్లర లేకపోతే.. టికెట్ వెనకాల తర్వాత ఇస్తామంటూ రాసి ఇస్తుంటారు. కొంత మంది కండక్టర్స్ ప్రమేయం లేకుండా.. తమ దిగాల్సిన స్టాప్ రావడంతో హడావుడిగా దిగేస్తుంటారు. దీంతో చిల్లర తీసుకోవడం మరిచిపోతుంటారు. కొంత మంది ప్రయాణికులు ఆయా బస్సు డిపోల దగ్గర వెళ్లి మిగిలిన చిల్లర తీసుకున్న సందర్భాలున్నాయి. ఒక్కోసారి ప్రయాణికులు.. మరోసారి కండక్టర్స్ వల్ల చిల్లరకు పెద్ద ప్రాబ్లమ్ అవుతోంది. కొన్ని సందర్భాల్లో కండక్టర్స్ దగ్గర నిజంగానే చిల్లర ఉండవు. ఇలా సమస్యల అన్నింటికీ చెక్ పెట్టేందుకు తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. బస్సుల్లో ఆన్‌లైన్ టికెటింగ్ విధానాన్ని తీసుకొచ్చింది తెలంగాణ ఆర్టీసీ. ప్యాసింజర్లకు, కండక్టర్లకు మధ్య చిల్లర గొడవలకు స్వస్తి పలికేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సిటీ బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్‌తో ప్రయాణం చేయవచ్చని తెలిపింది. ఇక నుంచి యూపీఐ పేమెంట్స్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంలో భాగంగా ఆన్‌లైన్ టికెటింగ్ తీసుకొచ్చామంటున్నారు ఆర్టీసీ అధికారులు. త్వరలోనే మరిన్ని ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకీ వస్తాయని అధికారులు తెలిపారు. చేతిలో చిల్లి గవ్వ లేకుండా కూడా ఇక నుంచి ఆర్టీసీ బస్సుల్లో తిరగొచ్చని తెలిపింది. అలా అని అకౌంట్‌లో డబ్బులు ఉండాల్సిందే..! దీంతో చిల్లర లేదని ప్రయాణం మధ్యలో బస్సు నుంచి దింపే పరిస్థితి నుంచి ప్రయాణికులకు విముక్తి లభించనుంది.

# మార్చి 31న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్ ప్రారంభం

**హైదరాబాద్ (మన వెలుగు ) మార్చి 03 :** సైనిక్ స్కూళ్ల తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లను కూడా ఏర్పాటు చేసే దిశగా తెలంగాణ సర్కార్ బాటలు వేస్తుంది. తొలుత రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నారు. మార్చి 31న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించనున్నారు. ఈ మేరకు శనివారం రేవంత్ రెడ్డి పాఠశాల బ్రోచర్, వెబ్‌సైట్‌ను విడుదల చేశారు. అనంతరం యూనిఫాం నమూనాలను పరిశీలించారు. దేశానికి రోల్ మోడల్‌గా వీటిని తీర్చిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని, క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. భద్రతా సిబ్బంది కుటుంబ ఆందోళనలను తొలగించడానికి ఈ ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో పోలీస్, యూనిఫామ్ సర్వీస్ ఉద్యోగుల పిల్లల కోసం నెలకొల్పుతున్న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభించనున్నారు. స్కూల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని, ఇందులో 50 శాతం సీట్లు యూనిఫాం (సెక్యూరిటీ) సిబ్బందికి రిజర్వ్ చేయబడ్డాయని తెలిపారు. పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇక మిగిలిన 50 శాతం సీట్లు ప్రజలకు అందుబాటులోకి ఉంటాయని అన్నారు. సైనిక్ స్కూల్స్ తరహాలో పోలీస్ స్కూళ్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థలో కొత్త ట్రెండ్‌ను అవలంబించాలని, క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. హోమ్ గార్డుల నుంచి ఎస్పీ ర్యాంక్ వరకు సిబ్బంది కేటగిరీ ఆధారంగా ఫీజు నిర్మాణం ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం ఆదేశాల మేరకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ నేతృత్వంలోని అధికారుల బృందం గత రెండు నెలలుగా ఈ పాఠశాల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసింది. అన్ని ప్రభుత్వ అనుమతులు, లీజు డీడ్‌లు, ఎంఓయూలు, ప్రిన్సిపాల్, సీనియర్ అధికారులు, ఉపాధ్యాయుల నియామకం, ప్రాథమిక మౌలిక సదుపాయాల పనులు పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

# పన్ను వేస్తే తక్షణ ప్రతిఘటన

ఒట్టావా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం నుండి మెక్సికో, కెనడా నుండి దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తారు. ఈ దేశాలతో సహా అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు ఏప్రిల్ 2 నుండి అమల్లోకి వస్తాయి. సోషల్ మీడియా ద్వారా ఈ ప్రకటన చేశారు. అదే సమయంలో కెనడాపై అన్యాయమైన పన్నులు విధిస్తే దెబ్బకు దెబ్బ తీస్తామని ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో హెచ్చరించారు. అదనపు సుంకాలు విధించకుండా ఉండటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కూడా ట్రూడో చెప్పారు. అమెరికాలోకి చట్టవిరుద్ధంగా దిగుమతి చేసుకునే ఫెంటానిల్ డ్రగ్‌లో ఒక శాతం మాత్రమే కెనడా నుండి వస్తుంది. అక్రమ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి సరిహద్దు నియంత్రణలను కఠినతరం చేశారు. అయితే, అమెరికా ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు కెనడా బాధ్యత వహించదని ఆయన అన్నారు. అమెరికాకు మాదకద్రవ్యాలు, వలసదారుల అక్రమ రాకపోకలను నిరోధించే పేరుతో ట్రంప్ సరిహద్దు దేశాలపై భారీ పన్ను భారాన్ని విధిస్తున్నారని ఆయన అన్నారు.

## అవసరమైన అన్ని ప్రతిఘటనా చర్యలు తీసుకుంటాం

బీజింగ్ : అమెరికా తాజాగా విధించే టారిఫ్‌లపై అవసరమైన అన్ని ప్రతిఘటనా చర్యలు తీసుకుంటామని చైనా స్పష్టం చేసింది. ఈ మేరకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. చైనా దిగుమతులపై అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. కెనడా, మెక్సికో దిగుమతులపై 25శాతం టారిఫ్‌లతో పాటు చైనా దిగుమతులపై అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ చెప్పారు. అమెరికా ఇలాంటి బెదిరింపులకు దిగడాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ శుక్రవారం చెప్పారు. ఫెంటనిల్ అంశాన్ని సాకుగా చూపిస్తూ అదనంగా పది శాతం సుంకాలకు దిగుతోందని ఆయన విమర్శించారు. చైనాను బ్లాక్‌మెయిల్ చేయడానికి, ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, కానీ చైనా ఇదంతా చూస్తూ వూరుకోదని, చట్టబద్ధమైన తన ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ఇటువంటి వాణిజ్య టారిఫ్‌ల యుద్ధంలో విజేత అంటూ ఎవరూ వుండరని చైనా పదే పదే చెబుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అమెరికా ఏకపక్షంగా విధించే ఈ టారిఫ్‌లు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయన్నారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాలతో పాటూ మొత్తంగా ప్రపంచ ప్రయోజనాలను కూడా ఇవి దెబ్బతీస్తాయన్నారు. ఫెంటనిల్ అనేది అమెరికా సొంత సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. అయినా కూడా ఫెంటనిల్ సమస్యపై అమెరికా స్పందనకు మానవతా దృక్పథంతో చైనా మద్దతునిచ్చిందన్నారు. ఒత్తిడి తీసుకురావడం, బలవంతపెట్టడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలు చైనాతో వ్యవహారానికి సరైన మార్గం కాదని అన్నారు. పరస్పర గౌరవం అన్న మౌలికాంశాన్ని వదిలిపెట్టి ఇటువంటి చర్యలకు దిగడాన్ని ఆయన ఖండించారు.

## అమెరికా-యుకెల మధ్య సుంకాలు లేని వాణిజ్య ఒప్పందం



బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ తో సమావేశంలో అమెరికా-యుకె 'నిజమైన వాణిజ్య ఒప్పందం'కు డోనాల్డ్ ట్రంప్ తలుపులు తెరిచారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఈరోజు సాయంత్రం డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమవడానికి ముందు సర్ కీర్ స్టార్మర్ వైట్ హౌస్ పర్యటన జరిగింది. ప్రధాన మంత్రి సర్ కీర్ స్టార్మర్‌తో సమావేశం తర్వాత డోనాల్డ్ ట్రంప్ సుంకాలు లేకుండా ఖూ-ఖఖ వాణిజ్య ఒప్పందానికి తలుపులు తెరిచారు. సోమవారం ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సొంత పర్యటన తర్వాత, ఉక్రెయిన్‌లో శాశ్వత శాంతిని నిర్ధారించడానికి ప్రారంభించిన యూరోపియన్ ఆకర్షణ దాడిలో భాగంగా, సర్ కీర్ నిన్న వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ నేడు వాషింగ్టన్‌కు స్వయంగా వెళ్లనున్న నేపథ్యంలో ఇది జరిగింది. వాషింగ్టన్‌లో "స్టార్మర్ ది చార్మర్"తో జరిగిన కీలక సమావేశం తర్వాత, చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఖఖ-ఖూ వాణిజ్య ఒప్పందం యొక్క అవకాశాన్ని డొనాల్డ్ ట్రంప్ తిరిగి టేబుల్‌పైకి తెచ్చారు. సుంకాలు లేని "నిజమైన ఒప్పందం"కి "చాలా మంచి అవకాశం" ఉందని అమెరికా అధ్యక్షుడు అన్నారు.ఇది అతను ఇతర దేశాలపై విధించినది. కానీ టోరీల క్రింద అటువంటి ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి గతంలో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆహార ప్రమాణాలు మరియు చీనూ వంటి కీలకమైన చర్చించారు.

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

నౌషెరా: పాకిస్థాన్ ఖైబర్ పఖ్తున్వా ప్రావిన్స్‌లో శుక్రవారం రోజు బాంబు పేలుడు సంభవించింది. నౌషెరాలోని ఓ మదరసాలో ప్రార్థనలో జరుగుతున్నప్పుడు జరిగిన ఈ పేలుళ్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయగా.. 20 మందికిపైగా గాయపడ్డారు. అయితే దీన్ని ఆత్మహుతి దాడిగా పోలీసులు భావిస్తున్నారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ మాజీ సభ్యుడు మౌలానా హమీదుల్ హక్ హక్కానిని లక్ష్యంగా చేసుకొని ఈ దాడిలో ఆయన కూడా మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. ఘటనస్థలికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. ఈ దాడిని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఇది ఒక హేయమైన, పిరికి చర్య అని ఆయన అన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తరాఖండ్ సిఎం ఏరియల్ సర్వే



చమోలీ: శుక్రవారం ఉత్తరాఖండ్‌లో చమోలి జిల్లాలో సరిహద్దు గ్రామం మానా సమీపంలో భారీ హిమపాతం కురిసింది. దీనివల్ల రహదారి నిర్మాణ పనుల్లో ఉన్న 55 మంది కార్మికులు మంచులో చిక్కుకుపోయారు. వీరిలో 47 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. మరో ఎనిమిది మంది కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శనివారం కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నేడు హిమపాత ప్రాంతాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఏరియాల్ సర్వే నిర్వహించారు. అలాగే ఈరోజు ఉదయం ఆయన జోష్‌మఠ్‌కి చేరుకున్నారు. గాయపడిన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్‌వో) కార్మికులను ఆయన కలుసుకున్నారు. వారిని చికిత్స కోసం జోష్‌మఠ్ మిలటరీ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. కాగా, శుక్రవారం మంచులో చిక్కుకున్న ఎనిమిది కార్మికులను రక్షించేందుకు కేంద్రం సహాయంతో నాలుగు ఆర్మీ హెలికాప్టర్లు వచ్చాయని, సహాయక చర్యలు ప్రారంభించాయని చమోలి జిల్లా మెజిస్ట్రేట్ సందీప్ తివారి శనివారం వెల్లడించారు.

# విషమంగా పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య పరిస్థితి



వాటికన్ సిటీ: పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని వాటికన్ తెలిపింది. పోప్‌ను యాంత్రిక వెంటిలేషన్‌లో చేర్చినట్లు వాటికన్ తెలిపింది. శ్వాసకోశ పరిస్థితి అకస్మాత్తుగా క్షీణించడంతో, ఆయనను యాంత్రిక వెంటిలేషన్‌లో చేర్చినట్లు వాటికన్ తెలిపింది. ప్రస్తుతం ఆయన కృత్రిమ శ్వాసలో ఉన్నారని వాటికన్ తెలిపింది. కానీ పోప్ ఆరోగ్య పరిస్థితి గురించి వాటికన్ మరిన్ని వివరాలను విడుదల చేయలేదు. పోప్ ఆరోగ్యం ఇతర రోజు మెరుగుపడిందని, ఆయన మంచం మీద నుండి లేచి కుర్చీలో కూర్చున్నారని నివేదించబడింది. ఫిబ్రవరి 14న ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా పోప్ రోమ్‌లోని ఒక ఆసుపత్రిలో చేరారు. అప్పుడు పోప్ మూత్రపిండాల పనితీరు దెబ్బతింది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ మరియు చికిత్స కారణంగా కిడ్నీ ప్రభావితమైంది.

## ఇయు కమిషన్ చీఫ్‌తో మోడీ భేటీ



యూరోపియన్ యూనియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సమావేశామయ్యారు. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టిఎ)ను ఈ ఏడాది చివరి నాటికి ముగించే దిశగా చర్చలు జరిపామని మోడీ తెలిపారు. అలాగే నూతన వ్యూహాత్మక భద్రత, రక్షణ భాగస్వామ్య ఒప్పందంపై కూడా చర్చించినట్లు చెప్పారు. భారత్-ఇయుల మధ్య సంబంధం సహజమైనది, సేంద్రీయమైనదని మోడీ ఈ సందర్భంగా అభివర్ణించారు. ప్రజాస్వామ్య విలువులు, ఉమ్మడి నమ్మకంపై ఈ బంధం ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఉర్సులా వాన్ డెర్ లేయన్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు, సాంకేతిక సహకారం, భద్రత, రక్షణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకున్న భౌగోళిక, రాజకీయ సందర్భం నేపథ్యంలో భారత్‌తో నిర్ణయాత్మక చర్యను కోరుకుంటున్నట్లు చెప్పారు. 21 మంది కమిషనర్లతో కూడిన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందంతో కలిసి ఉర్సులా వాన్ డెర్ లేయన్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు. ఒక దేశంలో ఇంత భారీ బృందంతో ఇయు కమిషన్ చీఫ్ పర్యటన జరపడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న ఇయు మధ్య సంబంధాలకు కొత్త ఊపును తీసుకొస్తుందని భావిస్తున్నారు. శుక్రవారం సమావేశంలో రష్యాపై ఆంక్షలపై ఎటువంటి చర్చలు జరగలేదని కేంద్ర విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ భేటీ ఉక్రెయిన్ వివాదంపై విస్తృతమైన చర్చలు జరిగినట్లు ఇయు అధికారి ఒకరు చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై భారత్-ఇయు మధ్య 2007లో తొలిసారిగా చర్చలు జరిగాయి. 2022లో పున:ప్రారంభమయ్యాయి. అయినా ఇప్పటి వరకూ ఎలాంటి పురోగతి లేదు.

## నేపాల్‌లో భూకంపం..

నేపాల్‌లోని సింధుపల్‌చౌక్ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున బలమైన భూకంపం సంభవించింది. దీంతో ఖాట్మండు, తదితర ప్రాంతాల్లో నలుగురు గాయపడ్డారు. తెల్లవారు జామున 2.51 గంటలకు రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రతతో భూకంపం నమోదయింది. కాగా ఖాట్మండుకు తూర్పున 65 కిమీ. దూరంలో సింధుపల్‌చౌక్ జిల్లాలోని భైరబ్‌కుండ వద్ద భూకంప కేంద్రం నమోదయినట్లు జాతీయ భూకంప పర్యవేక్షణ, రీసెర్చ్ కేంద్రం తెలిపింది. నేపాల్ దక్షిణ, తూర్పు ప్రాంత ప్రజలు భూకంపానికి చాలా భయపడ్డారు. కొన్ని చోట్ల ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఖాటండులో ఇద్దరు, భూకంపానికి భయపడి చౌతర కారాగారం నుంచి తప్పించుకోబోయిన ఖైదీ, సింధుచౌక్ జిల్లాలోని ఏ వయోవృద్ధుడు గాయపడ్డారని అధికారులు తెలిపారు. నేపాల్ అత్యంత చురుకైన టెక్టోనిక్ జోన్‌లలో ఒకటి(సీస్మిక్ జోన్లు, ఇది ఈ హిమాలయ దేశాన్ని భూకంపాలకు గురయ్యేలా చేస్తుంది. నేపాల్‌లో వచ్చిన అత్యంత విధ్వంసకర భూకంపం 2015లో వచ్చింది. అప్పుడు వచ్చిన భూకంపం రిక్టర్ సేలుపై 7.8 తీవ్రతగా నమోదయింది. నాటి ఆ భూకంపానికి దాదాపు 9000 మంది మరణించారు. పది లక్షల కట్టడాలు దెబ్బతిన్నాయి.

## బంగ్లా పాఠ్యాంశాల్లో మార్పులు..ఇందిర ఫోటో తొలగింపు



బంగ్లాదేశ్ నేషనల్ కరికులమ్ అండ్ టెక్ట్ బుక్ బోర్డు రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల విద్య పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేసింది. పాఠ్య పుస్తకాల్లోంచి మాజీ ప్రధాని షేక్ హసీనా అనే పేరును పూర్తిగా తొలగించింది. దీంతోపాటు బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రాలను కూడా తొలగించింది. బంగ్లా స్వాతంత్ర్య ఉద్యమంలో భారత్ పాత్రను తగ్గిస్తూ కొత్త పుస్తకాల్లో మార్పులు చేసింది. 1972 ఫిబ్రవరి 6న కోల్‌కతా ర్యాలీలో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ , ముజిబుర్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. ఆ తర్వాత అదే ఏడాది మార్చిలో ఇందిరాగాంధీ ఢాకాలో పర్యటించారు. ఈ రెండు సంఘటనలకు సంబంధించిన ఫోటోలు ఇప్పటివరకు చరిత్ర పుస్తకాల్లో ఉండగా, సవరించిన పాఠ్యాంశాల్లో వీటిని తొలగించారు. అయితే 1971 నాటి యుద్ధంలో భారత ఆర్మీ ముక్తివాహిని పాల్గొన్న అంశాలు, ఆ ఏడాది డిసెంబర్ 16న పాక్‌సైన్యం లొంగిపోయిన దృశ్యాలను కొత్త సిలబస్‌లో కొనసాగించారు. ఇక బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం రావడానికి భారత్ కారణమంటూ గతంలో దేశ చరిత్రలో పేర్కొన్నారు. తాజా సవరణలో ఈ అంశాన్ని మార్చారు. తొలుత భూటాన్ తమకు సాయం చేసిందని పేర్కొన్నారు. అంతకు ముందు అన్ని పాఠ్య పుస్తకాల వెనుక పేజీలో మాజీ ప్రధాని షేక్ హసీనా సందేశం ఉండగా, కొత్త పుస్తకాల్లో దాన్ని తొలగించారు. ఆమె తండ్రి రెహమాన్ నాయకత్వాన్ని కీర్తిస్తూ రాసిన అంశాలను కూడా తగ్గించారు.దాని స్థానంలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఇతర రాజకీయ నేతల ప్రస్తావనను తాజా సవరణలతో ప్రైమరీ, సెకండరీ. ఉన్నత విద్యకు సంబంధించిన 441 పుస్తకాల్లో మార్పులు చేయాల్సివస్తోంది. 2025 విద్యా సంవత్సరానికి గాను 40 కోట్లకు పైగా కొత్త పుస్తకాలను ముద్రించ నున్నట్టు తాత్కాలిక ప్రభుత్వం లోని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. దీనిపై ఎన్‌సిటీబీ ఛైర్‌పర్సన్ రీజుల్ హసన్ మాట్లాడుతూ 2012 కరికులమ్ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా సవరణలు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకురానున్నట్టు పేర్కొన్నారు.

## ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఉపశమనం

న్యూఢిల్లీ : వెల్లియన్‌గిరి కొండ దిగువన సరైన పర్యావరణ అనుమతి లేకుండా భవనాల నిర్మాణంపై జగ్గీ వాసుదేవ్ సారథ్యంలోని ఈశా ఫౌండేషన్‌కు తమిళనాడు కాలుష్య నివారణ బోర్డు (టిఎన్‌పిసిబి) జారీ చేసిన నోటీసులను రద్దు చేసిన మద్రాసు హైకోర్టు ఉత్తర్వులపై జోక్యానికి సుప్రీం కోర్టు శుక్రవారం నిరాకరించింది. కోయంబత్తూరు వెల్లియన్‌గిరి కొండలో నిర్మించిన ఈశా ఫౌండేషన యోగా, ధ్యాన కేంద్రంపై నిర్బంధ చర్య ఏదీ ఉండరాదని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్‌బీ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కాలుష్య నియంత్రణ బోర్డు జారీ చేసిన పర్యావరణ నిబంధనలు, ఆదేశాలు అన్నిటినీ యోగ, ధ్యాన కేంద్రం పాటిస్తుందని బెంచ్ తెలియజేసింది. యోగ, ధ్యాన కేంద్రాన్ని విస్తరించే పక్షంలో సముచిత ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతి తీసుకోనున్నట్లు బెంచ్ తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వు అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణకు ఆనవాయితీని సృష్టించబోదని, కేసు విలక్షణ వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా ఈ ఉత్తర్వు జారీ చేయడమైందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కోయంబత్తూరులో ఈశా ఫౌండేషన్ ఏర్పాటు చేసినవి విద్య కేటగరీ కిందనకు వస్తాయని పేర్కొంటూ హైకోర్టు 2022 డిసెంబర్ 14న టిఎన్‌పిసిబి నోటీసును కొట్టివేసింది. 2021 నవంబర్ 19న బోర్డు జారీ చేసిన నోటీసును హైకోర్టు కొట్టివేసి, ఈశా ఫౌండేషన్ పిటిషన్‌ను అనుమతించింది. ముందస్తు పర్యావరణ అనుమతి లేకుండా వెల్లియన్‌గిరి కొండ దిగువన భవనాల నిర్మాణంపై బోర్డు సంజాయిషీ నోటీస్ జారీ చేసింది.


# ఆదివాసి విజ్ఞాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోని, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షణకు పాటు పడాలి





**ఆదిలాబాద్ (మన వెలుగు) మార్చి 02 :** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఉట్నూర్ వెళ్ళే రోడ్డు మన్కపూర్ గ్రామం దగ్గర ఆదివాసి విజ్ఞాన కేంద్రాన్ని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి, రిటైర్డ్ డిహేచ్ఎంఓ డాక్టర్ తోడషం చందు, ప్రాముఖ వ్యాపార వేత్త ఏలేటి అశ్వినీ రెడ్డి మరియు ఆదివాసి గ్రామ పటేళ్లలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..ఆదివాసి సమాజ పరిరక్షణకు, సంస్కృతి సంప్రదాయాల , మానుగడ కోరకు ఆదివాసి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించు కోవడం శుభపరిణామం అని, ఏర్పాటు చేసినటువంటి విజ్ఞాన కేంద్రం ఒక మైలు రాయిగా నిలుస్తుందని, ఈ యొక్క విజ్ఞాన కేంద్రం ప్రతి ఆదివాసిల జీవితలలో వెలుగులు నింపుతూ ప్రభుత్వాలకు, అధికారులకు వారధిగా ఉండాలని, అంతే కాకుండా ఆదివాసిల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. విజ్ఞాన కేంద్రాన్ని అన్ని రంగాలలో, అన్ని రకాల మౌళిక సదుపాయాల కల్పనకు ఐటిడిఏ మరియు ప్రభుత్వం చేయుతానివ్వల్సిన అవసరం ఉందని అన్నారు, ఆదివాసి విజ్ఞాన కేంద్రం ద్వారా ఆదివాసి సమాజం ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు తమ జాతి పరిరక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు.అనంతరం ఇటీవల కాలంలో ప్రధాన మంత్రి మాన్ కీ భాత్ కార్యక్రమంలో ప్రశంసలు అందుకున్న తోడషం కైలాస్ ను ఆదివాసీ సేన ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది,ఆదివాసీ సంప్రదాయం అయినటువంటి, పౌష్టికమైన వేసవి కాలంలో ఆరోగ్యం కాపాడేటువంటి ఉచిత అంబలి కేంద్రాన్ని, చలి వేంద్రం ను ఏర్పాటు చేశారు. అనంతరం ఆదివాసి గ్రామ పటేళ్లకు శాలువాలతో ఆదివాసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి, ఆదివాసి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయిబాబు, రాష్ట్ర కోశాధికారి కోముురం అనిల్ కుమార్, %ూజుఔజూ% జిల్లా కార్యదర్శి కోవ నాగోరావ్,మాజీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తోడషం చందు,వజ్జ జ్యోతిబసు, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోట్నక గణపతి, ఆదివాసి సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పేందూర్ శ్రీనివాస్, రాయి సెంటర్ సార్మేడిలు పేందోర్ జైరాం, కాత్లె భారత్, ఆదివాసి గ్రామ పటేళ్ల పోరం అధ్యక్షులు ఆత్రం భీంరావ్, ఆదివాసి సేన జిల్లా సలహాదారులు ఉయిక లక్ష్మణ్, ఆదివాసీ సేన వివిధ మండలల అధ్యక్షులు సేడ్మకి భీం రావ్, ఉయిక శ్యాంరావు,మేస్రం సుదర్శన్, సోయం గుణవంత్, మడవి వేంకటరావు, కాత్లె విట్టల్, కుంరం చత్రుఘన్, సలాం జాకు, తోడషం రమేష్, సేడ్మకి కాశీరం కోట్నక కేశవ్, కుడ్మత మనోహర్, గేడం జంగు, ఆలం శ్రీను, మడవి రాము, కుంరం విష్ణు, ఆదివాసీ గ్రామ పటేళ్లకు తదితరులు పాల్గొన్నారు

# వ్యాపారవేత్తలను తయారుచేయటం లక్ష్యంగా పెట్టుకున్నాం



**కూకట్పల్లి (మన వెలుగు) మార్చ్ 02 :**మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలి శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగంఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (వైస్ ) %ు% బి2బి ఎక్స్పో 2025 హైదరాబాద్లోని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి క్వ్యొ నేషనల్ కాన్ఫరెన్స్కు శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం హాజరై మహిళా వ్యాపారవేత్తలకు మరియు బి2బి కార్యక్రమాలకు తన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరంగం ఫౌండేషన్ క్వ్యొ (కాన్ఫడరేషన్ అఫ్ విమెన్ ఇంట్రెప్రెనేర్స్ ) మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇద్దరు సంస్థలు కలిసి నూతన మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి వ్యాపార అవకాశాల విస్తరణకు సహకరించనున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం చేయబడినాయి. అలాగే 40 పైగా బయ్యర్లు (ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు) 70 పైగా సెల్లర్లు పాల్గొన్న బి2బి ఎక్స్పో ఈవెంట్ జరిగింది. శ్రీమతి ఇందుమతి శ్రీరంగం ఈ సమ్మిట్లో శ్రీరంగం ఫౌండేషన్ తరఫున రెండు రోజులపాటు పూర్తిగా పాల్గొని మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి మద్దతుగా ఫౌండేషన్ చేసే కృషిని వివరించారు. శ్రీరంగం ఫౌండేషన్ మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో శ్రీరంగం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇందుమతి శ్రీరంగం తన ప్రసంగంలో తెలిపారు. తో కలిసి పని చేయడం ద్వారా మరిన్ని మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఆమె వెల్లడించారు.

# సి.బి.ఐ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై సస్పెన్షన్ వేటు



**అమరావతి (మన వెలుగు) మార్చి 02 :** సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. 2019 నుంచి 2024 వరకు ప్రభుత్వ అనుమతి లేకుం డా విదేశాలకు వెళ్లడం, అదేవిధంగా విదేశాలకు వెళ్లే సమయంలో కొన్ని పర్యటనలకు అనుమతి తీసుకున్నప్పటికీ ట్రావెల్ ప్లానింగ్ కు విరుద్ధంగా విదేశాల్లో పర్యటించినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.దీంతో ఆలిండియా సర్వీసు నిబంధనలను సునీల్ కుమార్ ఉల్లంఘించినట్లు ఆరోపణలు రావడంతో దీనిపై గతంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్పీ సిసోదియా నేతృత్వం లో విచారణ కమిటీని ప్రభు త్వం ఏర్పాటు చేసింది. ప్రాథమిక సాక్ష్యాధారాలు నిర్ధారణ కావడంతో సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయా లని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ ఆదివా రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఫైర్ సర్వీస్ డీజీగా ఉన్నప్పుడు, సిఐడీ ఛీఫ్ గా ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడ్డారని, అప్పటి ము ఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,కి పూర్తి అనుకూలంగా పనిచేశాడని పీవీ సునీల్ పై మొదటి నుంచి టీడీపీ ఆరోపణలు చేస్తుంది.అదేవిధంగా మాజీ ఎంపీ, ప్రస్తుత ఏపీ డిప్యూటీ స్పీక ర్ రఘురామ కృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసును సునీల్ కుమార్ ఎదుర్కొం టున్నారు.సీఎస్ విజయా నంద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఐపీఎస్ అధికా రులకు విదేశీ ప్రయాణానికి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి. ప్రభుత్వ విధానాల ప్రకారం..రాష్ట్ర ప్రభుత్వాలకు విదేశీ ప్రయాణానికి అనుమతి ఇచ్చే హక్కు ఉంది. అయితే, డీఓపీటీ (2003) మార్గదర్శకాల ప్రకారం ముందుగా అనుమతి తీసు కోవాలి. పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ ముఖ్యమైంది. అనుమతి లేకుండా విదేశీ పర్యటనలు పోలీసు సర్వీసు నిబంధనలకు విరుద్ధం. ఐపీఎస్ అధికా రులు అధిక సున్నితమైన సమాచారాన్ని కలిగి ఉంటారు. అనుమతి లేని పర్యటనలు జాతీయ భద్రతకు ప్రమాదం కలిగించవచ్చునని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. అయితే, ముందస్తు అను మతి లేకుండా పలుసార్లు విదేశీ యాత్రలకు వెళ్లినట్లు సునీల్ కుమార్ పై అభియోగాలు ఉన్నాయి.అఖిలభారత సర్వీస్ ఉద్యోగుల కోడ్ ఆఫ్ కాండక్ట్ కు వ్యతిరేకంగా సునీల్ వ్యవహరించినట్లు భావిస్తూ డీజీపీ ర్యాంకులో ఉన్న ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది.

# ఘనంగా సూరారం గజానంద్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి (మన వెలుగు) మార్చ్ 02 :** సూరారం యూత్ బజరంగ్ దళ్ నాయుకులు గజానంద్ జన్మదిన వేడుకలు విశ్వకర్మ కాలనీ ప్రెసిడెంట్ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన మిత్రులు తో పాటు కలిసి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పూలమాలలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికి ఇలాగే కలిసి నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు గజా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వ కర్మ కాలనీ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి , వారల నవీన్ , ఏరుకుల్ రాజు , రాజు గౌడ్ , జైరామ్ , మల్లారెడ్డి , శివ కుమార్ , అశోక్ , షఫీ , జగన్ , పవన్ , అభిలాష్ , తదితురులు పాల్గొన్నారు.

# నూతన ఐ మాక్స్ లైట్స్ ఏర్పాటు హర్షనీయం




**కొడంగల్ (మన వెలుగు )మార్చ్ 02 :** దౌలతాబాద్ గ్రామపంచాయితీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వీధి వీధికి ఐమాక్స్ బల్బులు ఏర్పాటు చేయడం జరిగింది నేతజి నగర్ దగ్గర,నిలకంఠ గుడి దగ్గర,బ్రహ్మముగారి మఠం గుడి దగ్గర,హనుమాన్ గుడి దగ్గర,దౌల్తాబాద్ లో హై మస్ట్ లైట్స్ మార్కింగ్ వేయడం జరిగింది తొందరగా అయ్యే విదంగా కృషి చేస్తామన్నారు అభిమానం తో సీఎం రేవంత్ రెడ్డి గారికి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి ప్రతేకంగా ధన్యవాదములు.దీనిలో భాగంగా సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వెంకట్రావు మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోడి వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు జంగం వీరన్న సార్ గారు అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలు గడ్డమీది మహిపాల్. పట్నం గోవిందు. ఆలిటి సాయిలు. తోట అశోక్. బిజ్జారం నరేందర్. మూతుల సిద్ధప్ప. మాజీ సర్పంచ్ బీములు మంత పుల్లప్ప మంతా అంజి భాస్కర్ పాల్గొనడం జరిగింది.

# జగద్గిరిగుట్ట బస్ డిపో కోసం స్థానికుల పోరాటం




**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మార్చ్ 02 :** కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో పాత బస్ డిపో స్థితిగతులు దయనీయంగా మారాయి. బస్సులను పార్కింగ్ చేసేందుకు తగిన స్థలం లేకపోవడంతో పాటు, రాత్రిపూట వివిధ జిల్లాల నుండి వచ్చే సుమారు 40 బస్సులకు పార్కింగ్ కష్టతరంగా మారింది. ఉదయం, సాయంత్రం రద్దీ సమయంలో బస్టాండ్ ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దశాబ్ద కాలంగా స్థానిక ప్రజలు హెచ్ఎంటీ స్థలంలో కొత్త బస్ డిపో నిర్మించాలని నిరంతరం డిమాండ్ చేస్తున్నారు. 2017 ఎంపీ ఎన్నికల సమయంలో అప్పటి మంత్రి కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే వివేకానంద కొత్త డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దాన్ని అమలు చేయకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.నూతన బస్ డిపో నిర్మాణానికి సంబంధించి ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ ఆకుల సతీష్ టీం మరియు జగద్గిరిగుట్ట బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించరు .ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. మెనీ తెలంగాణగా పేరొందిన జగద్గిరిగుట్టకు 10 ఎకరాల్లో నూతన బస్ డిపో నిర్మించి ప్రజలకు వాహన సౌకర్యాన్ని అందించాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, ఆంజనేయులు, అమలేశ్వరి, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, సుభాష్, లానా, విశాల్, పనింద్ర, సంతోష్, శివ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ జూపల్లి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి : (మన వెలుగు) మార్చ్ 02 :** కూకట్ పల్లి 121 డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరా, దీనబంధు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ ప్రభృతులు జూపల్లిని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ, కార్పొరేటర్ జూపల్లి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ డివిజన్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కితాబిచ్చారు. అంతకుముందు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్ ప్రభృతులతోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు జూపల్లిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేద యువతి వివాహానికి 24 వేల ఆర్థిక సాయం



**గొల్లపల్లి (మనవెలుగు) మార్చి 02 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామానికి చెందిన బుర్ర వెంకన్న- వజ్రవ్వ లది నిరుపేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వీరి పెద్ద కూతురు వివాహం ఈనెల 6వ తేదీన నిశ్చయం కాగా వీరి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని గ్రామ మాజీ సర్పంచ్, గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ గారు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. తాను సహాయం చేయడమే గాక గ్రామస్తులకు వీరి కుటుంబ పరిస్థితుల గురించి వివరించరు. దీంతో స్పందించిన గ్రామస్తులు దుర్గ మల్లేశం 10,000 రూపాయలు, దుర్గం చంద్రయ్య గౌడ్ 2000 రూపాయలు, కళ్లెం రాజన్న 2116 రూపాయలు, గొట్టి పలుకుల తిరుపతి 1000 రూపాయలు, మిట్టపల్లి రమేష్ 1000 రూపాయలు, కుడుకల గంగరాజం 1000 రూపాయలు, బండారి సత్తన్న 1000 రూపాయలు, బండారి మహేష్ 1000 రూపాయలు, దాసరి గంగరాజం 25 కేజీల బియ్యం బస్తా ఆ కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ఉర్దూ మీడియం ఉపాధ్యాయునికి
## అధికారుల ప్రశంసలు అభినందనలు

**ల్లపల్లి (మనవె లుగు) మార్చి02 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి ?మండలం తిరుమలపురంపిడి గ్రామ ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ టీచర్ మొహమ్మద్ ముఖీమ్ ఉద్దీన్ రాష్ట్ర సైన్స్ ఫెయిర్ ?కు తమ పాఠశాల తరుపున పరిశోధన పత్రం సమర్పించగా రాష్ట్ర స్థాయిలోఎస్ ఈ ఆర్టీ డైరెక్టర్ ఆనంద్ కిశోర్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారి ఈవి నర్సింహారెడ్డి లు ఎంపికచేసి ?ప్రశంశ పత్రం అందజేశారు.టీచర్ ను మండల విద్యాధికారి జమున దేవి స్టాఫ్ గ్రామప్రజలు తదితరులు అభినందనలు తెలిపారు.



# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ హర్షనీయం
## - జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ

**మెట్ పల్లి (మన వెలుగు) మార్చి 02 :** తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని పార్టీలో కులాల మతాల గురించి మాట్లాడే వాళ్లు ఎంతటి వారైనా ఇలాంటి నిర్ణయాలే ఉంటాయని అందే మారుతి బాపూజీ అన్నారు బడుగు బలహీన వర్గానికి చెందిన మల్లన్నకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవిస్తే ఆ పదవికి న్యాయం చేయలేక ఏదో మంత్రి పదవి ఆశించి పార్టీని విమర్శించడం నమ్మిన పార్టీకి వెన్నుపోటు పొడవడం వచ్చింది మల్లన్నకు తగదని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ హితవు ఫలికారు రాష్ట్రానికి మంచి పరిపాలికుడు కావాలి తప్ప కులాలు కావని నాడు కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి కాంక్షతో ప్రత్యేక తెలంగాణ నినాదంతో ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన సంగతి ప్రజలకు తెలుసని అదే ముఖ్యమంత్రి పదవిపై కాంక్షతోని తీన్మార్ మల్లన్న బీసీలకు అన్యాయం జరుగుతోందని కేకలు బొబ్బలు పెడుతున్నారని దీన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులను రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి గవర్నర్ ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రులను చేసి ఉన్నత పదవుల్లో నియమించిన చరిత్ర కాంగ్రెస్ కుందని అటువంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మల్లన్నకు తగదని సేవాదల్ అధ్యక్షులు మారుతి బాపూజీ అన్నారు కులాల మతాల ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి బిజెపి పార్టీతో లోపయ్య కారి ఒప్పందం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు ఇప్పటికైనా పార్టీని విమర్శిస్తే బడుగు బలహీన వర్గాలే మల్లన్నకు బుద్ధి చెప్తాయని అన్నారు మల్లన్నను పార్టీ నుండి సస్పెండ్ చేసినందుకు పార్టీ అధిష్టానానికి పార్టీ క్రమశిక్షణ కమిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పార్టీ తరపున బీసీల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అందే మారుతి బాపూజీ అన్నారు



# మా అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అమోఘం

**ముధోల్ (మనవెలుగు) మార్చ్ 02 :** మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు కూతురు అల్లుడు బి.క్షేమ సుమిధ్ కుమార్ 2 వ పెళ్లిరోజును పురస్కరించుకొని లోకేశ్వరమ్ మండలం మోహలా గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లోకేశ్వరమ్ తహశీల్దార్ మోతిరాం హాజరై మహారాష్ట్ర వలస కూలీలకు దాదాపు 50 మందికి నూతన బట్టల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరా లుగా ఆంజనేయులు చేస్తున్న సేవలను అమోఘం అని అదేవిధంగా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిరంతరం చేస్తున్న అన్నదానాన్ని కొనియాడడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఆలోచించి వృధా ఖర్చు చేయకుండా వారి వారి పుట్టినరోజు పెళ్లి రోజులను పేదవారికి సహాయం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు లోకేశ్వరం సర్వేయర్ సునీత్, రమేష్, సుధాకర్, భోజన తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారా..?

ఎన జీవితంలో చాలా సమస్యలకూ కారణం ఆర్థిక ఇబ్బందులే. డబ్బు లభించడం ఆలస్యమైతే మనలోని ఆనందం తగ్గిపోతుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన వస్తువులను ఇంట్లో ఉంచితే ఆర్థిక స్థితి మెరుగవుతుంది. వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని వస్తువులు ఇంట్లో ధనం నిలబడేలా చేస్తాయి. మీరు కూడా మీ ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా..? ఇంట్లో విపత్తులు, అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు రావడానికి నెగెటివ్ ఎనర్జీ ఒక కారణంగా ఉంటుంది. ఆ నెగెటివ్ శక్తిని తొలగించడానికి వాస్తు శాస్త్రంలో కొన్ని పరిహారాలను సూచించారు. ఏనుగు తెలివితేటలతో, సంపదతో, శక్తితో కూడిన జీవిగా పరిగణించబడుతుంది. ఇంట్లో వెండి ఏనుగు విగ్రహాన్ని ఉంచితే అదృష్టం, ఆర్థిక ప్రగతి పెరుగుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇంట్లో ఉత్తర దిశలో లేదా నైరుతి మూలలో ఈ విగ్రహాన్ని ఉంచడం శుభప్రదం.చేప ఆరోగ్యానికి, శాంతికి, ధనప్రాప్తికి చిహ్నంగా పరిగణించబడుతుంది. ఇంతేకాకుండా చేపల ఆకృతి ఇంట్లో సానుకూల శక్తిని పెంచుతుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వెండి లేదా ఇత్తడితో తయారు చేసిన చేప విగ్రహాన్ని ఇంట్లో ఉంచితే ధన లాభం కలుగుతుందని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. శ్రీకృష్ణుడి చేతిలో వేణువు ఉండడం అందరికీ తెలుసు. అది శాంతిని, ఆనందాన్ని, సంపదను ప్రదర్శిస్తుంది. వాస్తు ప్రకారం ఇంట్లో తూర్పు లేదా ఉత్తర దిశలో వేణువును ఉంచడం ఎంతో శుభప్రదంగా ఉంటుంది. వేణువు నెగెటివ్ ఎనర్జీని తొలగించి ఇంట్లో సంతోషాన్ని, ఆర్థిక ప్రగతిని పెంచుతుంది. సాధారణంగా మనం చూసే కొబ్బరికాయలో మూడు కళ్ళుంటాయి. కానీ అరుదుగా కనిపించే ఒంటి కన్ను కొబ్బరికాయ ప్రత్యేక శక్తిని కలిగి ఉంటుంది. వాస్తు శాస్త్రం ప్రకారం దీన్ని ఇంట్లో ఉంచితే లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుంది. ఇది ఇంట్లో నిలిచిపోయే నెగెటివ్ శక్తిని తొలగించడమే కాకుండా కొత్త సంపదను ఆకర్షిస్తుంది. గోమతి చక్రం ఒక ప్రత్యేకమైన రత్నం ఇది సముద్రంలో మాత్రమే లభిస్తుంది. దీన్ని ఇంట్లో ఉంచడం వల్ల నిధి ప్రాప్తి కలుగుతుందని నమ్మకం.

# సామాజిక సేవకుడికి సమాజ్ విభూషణ్ పురస్కారం

**ముధోల్ (మన వెలుగు ) మార్చ్ 02 :** మానవసేవే మాధవ సేవ అనే నానుడికి అక్షరాల నిజం చేసిన ఘనత గడ్డం సుభాష్ కు దక్కుతుంది. మండల కేంద్రమైన ముధోల్ చెందిన గడ్డం సుభాష్ మహారాష్ట్రలోని భోకర్ తాలూకా మాతుల్ లో సభాపతి శిరీష్ దేశము గోర్టేకర్- మాజీ సభాపతి బాలాసాహెబ్ చేతులమీదుగా సాహిత్య సమ్మేళన కార్యక్రమంలో సమాజ్ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తమ వంతు సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, రక్తం అవసరం ఉంటే రక్తదానం చేయడం వంటి కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అదే విధంగా తన సొంత వాహనంలో 24 గంటల పాటు స్థానికులకు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను సైతం కాపాడారు. సేవా కార్యక్రమాలను గుర్తించి స్థానికంగానే కాకుండా పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో సైతం సన్మానించడం తమ ప్రాంత ప్రజల సన్మానమని పేర్కొన్నారు. మెడల్ తో పాటు సమాజ్ విభూషణ్ పురస్కార పత్రాన్ని అందించారు. గత నెల క్రితమే సమాజ్ భూషణ్ పురస్కారం సైతం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా తనను ప్రోత్సహిస్తున్న శ్రేయోభిలాషులు, మిత్రులు, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. పురస్కారాన్ని తన తండ్రికి అంకితం చేస్తానని పేర్కొన్నారు. తాను బ్రతికున్నన్ని రోజులు నిజాయితీతో ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. రెండు పర్యాయాలు సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మహారాష్ట్రలోని ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. అవార్డు అందుకున్న సుభాష్ కు స్థానికులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినందించారు.



# అంగరంగ వైభవంగా జరిగిన సంస్కృతి
## గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ సంబురాలు

**శేర్లింగంపల్లి( మనవెలుగు) మార్చ్ 02 :** సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక నృత్య,కళా ప్రదర్శనలు అతి తక్కువ ఫీజులతో,అన్ని తరగతుల కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతూ అందరి మన్ననలు పొందుతూ చుట్టూ ప్రక్కల మంచి స్కూల్స్ గా పేరు గాంచిన సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నేడు 14వ వార్షికోత్సవ సంబురాలు జరుపుకుంది. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ వేడుకలకు మాదాపూర్ లోని శిల్పకళా ఆడిటోరియం వేదికగా మారింది. ఈ వేడుకలకు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, సెంట్రల్ సంగీత్ నాటక్ అకాడమీ అవార్డి చైర్ పర్సన్, ప్రొఫెసర్ అలేఖ్య పంజాల, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, స్థానిక నాయకులు, ప్రముఖులు విచ్చేసారు. ఈ సందర్భంగా సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ విచ్చేసిన ప్రముఖులకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, శాలువాతో సన్మాంచి, మెమోంటోతో సత్కరించారు. అనంతరం సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక, నృత్య, కళా ప్రదర్శనలు విచ్చేసిన అహుతులను, ప్రముఖులను, నాయకులను, తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని, విద్యార్థులు ఈ 14 సంవత్సరాలలో సాధించిన విజయ ప్రస్థానాలను కొనియాడారు. విద్యార్థులను ఎటువంటి ఒత్తిడికి గురి చెయ్యకుండా, వారికీ అర్థం అయ్యేట్టుగా విద్య భోధన చెయ్యటంలో సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నూతన ఒరవడిని సృష్టించిందని అన్నారు. నేటి రోజులలో అతి తక్కువ ఫీజులతో, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిచటం అంటే కత్తి మీద సామేనని అన్నారు. కానీ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ విద్యా విధానంలోను, స్కూల్ ఫీజుల విషయంలోను, చరిత్ర సృష్టించిరాని అన్నారు. ముఖ్యంగా అన్ని తరగతి కుటుంబాలకు అందుబాటులో విద్యను అందించాలని, ఎవరికి సాధ్యం కానీ అతి తక్కువ ఫీజులతో, ఉన్నత విద్యను అభ్యసించిన సిబ్బందితో ఈ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నడపటం చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుందని అన్నారు. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని విచ్చేసిన పెద్దలు ఆకాంక్షించారు. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ వేడుకల్లో సీనియర్ నాయకులు పేరుక రమేష్ పటేల్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, శ్రీనివాస్ చౌదరి, మంగళరావు తిరుపతి, బుడుగు తిరుపతి రెడ్డి, చింతల రాజు యాదవ్, పలువురు ప్రముఖులు, దాదాపుగా 15 వందల మంది విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# అధిక బరువు ఉన్నవారు కొబ్బరి నీరు తాగితే..

మనలో కొబ్బరి నీళ్లు తాగడానికి ఇష్టపడని వారు ఎవరూ ఉండరు. కొబ్బరి నీరు మన శరీరంలో నీటి కొరతను తీరుస్తుంది. శరీరం నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఇది రుచికరమైనది మాత్రమే కాదు మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. కొబ్బరి నీటిలో విటమిన్లు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉన్నాయి. కొబ్బరి నీరు శరీరానికి అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. కొబ్బరి నీటిలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ సి, బి విటమిన్లు, ఐరన్, మాంగనీస్, జింక్, అమైనో ఆమ్లాలు, సైటోకినిన్లు సైతం అధికంగా ఉంటాయి. అయితే, డయాబెటిస్, అధిక బరువు ఉన్నవారు కొబ్బరి నీరు తాగొచ్చా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఊబకాయం అనేది వ్యాధి కాదు.. కానీ, అది అనేక వ్యాధులకు కారణం అవుతుంది. కాబట్టి, బరువు తగ్గడానికి, బొడ్డు చుట్టూ పేరుకుపోయిన కొవ్వును తగ్గించడానికి, కొబ్బరి నీళ్లను మీ అలవాటులో భాగం చేసుకోండి. ఇలా చేయడం వల్ల మీ శరీరం కొన్ని నెలల్లోనే తిరిగి మీ పూర్వపు ఆకారంలోకి వస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు రోజూ కొబ్బరి నీళ్లు తాగాలి. ఎందుకంటే ఇది రక్తంలో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఆపై కొవ్వు తగ్గడం వల్ల బిపి క్రమంగా సాధారణ స్థితికి వస్తుంది. అంతేకాదు..కొబ్బరి నీరు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కొబ్బరి నీటిలో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు మితంగా తాగవచ్చు. కొబ్బరి నీటిలో పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ సి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. కరోనా కాలం తరువాత, ఇన్ఫెక్షన్‌ను నివారించడం గురించి దాదాపు ప్రజలందరి లోనూ అవగాహన పెరిగింది. అటువంటి పరిస్థితిలో మనం క్రమం తప్పకుండా కొబ్బరి నీళు ్ల తాగితే, అది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొబ్బరినీళ్లు తరచూ తీసుకోవటం వల్ల ఇన్ఫెక్షన్లు, అనేక వ్యాధులతో సులభంగా పోరాడగలుగుతాము.



# షుగర్ ఉన్నవారు తేనె తినడం మంచిదేనా..?



తేనె ఒక సహజ తీపి పదార్థం. ఇందులో ఐరన్, విటమిన్ సి, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం, యాంటీ-ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఆయుర్వేద గుణాలు సైతం సమృద్ధిగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉన్న తేనె అందరికీ సరిపోతుందా..? మధుమేహం ఉన్నవారు తేనె తింటే మంచిదేనా..? అనే సందేహం చాలా మందిని వెంటాడుతుంది. షుగర్ ఉన్నవారు తేనె తీసుకుంటే ఎలా తీసుకోవాలి. నేటి ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది డయాబెటిస్ ఇబ్బంది పడుతున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా మధుమేహం వెంటాడుతోంది. పూర్తిగా నివారించలేని షుగర్ వ్యాధిని మంచి లైఫ్‌స్టైల్‌ని పాటిస్తూ.. సరైన ఆహారాన్ని తీసుకుంటూ, శారీరక శ్రమ ద్వారా కంట్రోల్ చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అయితే, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు తక్కువ మోతాదులోనే తేనె తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. షుగర్ ఉన్నవారు తేనెను పరిమితంగానే వాడాలి. తేనెలో రోగనిరోధక శక్తి ఉన్నప్పటికీ ఇందులో చక్కెరలు అధికంగా ఉంటాయి.. తేనెలో ఉండే గ్లైసెమిక్ ఇండెక్స్ చక్కెర కంటే తక్కువ స్థాయిలో ఉంటుంది. కానీ ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. కాబట్టి తేనె విషయంలో జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. తేనె తెల్ల చక్కెర కంటే తియ్యగా ఉంటుందని మీరు గుర్తుంచుకోవాలి. కాబట్టి దీనిని తక్కువ పరిమాణంలో మాత్రమే వాడాలి. తేనెలోని చక్కెరలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కాబట్టి మీ బ్లడ్‌షుగర్ ఎక్కువగా ఉంటే, మీరు తేనె తీసుకోవడం మానుకోవాలి. లేకపోతే, సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని సూచిస్తున్నారు. మీరు సాధారణంగా చక్కెరను ఉపయోగించే చోట తేనెను తక్కువ మొత్తంలో ఉపయోగించవచ్చు. కానీ, తేనె తీసుకునే ముందు, మీరు మీ వైద్యుడిని సంప్రదించాలి. వైద్యుడిని సంప్రదించకుండా తేనె తీసుకోవడం ప్రమాదకరం. ఒక రోజుకు ఒక టీస్పూన్ కంటే ఎక్కువ తేనె తీసుకోవద్దు. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కనిపిస్తాయి. ఇది దగ్గును తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు కూడా దీన్ని తినాలి. మీకు చాలా ఉపశమనం లభిస్తుంది. తేనెలో యాంటీ-ఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కనిపిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

# డ్రై ఫ్రూట్స్ నానబెట్టి తింటున్నారా..?



ముఖ్యంగా గ్యాస్, అజీర్తి సమస్యలు దరిచేరవని అంటున్నారు. రాత్రంతా నీళ్లలో నానబెట్టిన నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీటితో ఆక్సిడేటివ్ స్ట్రెస్ కూడా తగ్గుతుందని వివరిస్తున్నారు. సాధారణ గింజల కంటే నానబెట్టిన గింజల్లో కేలరీల సంఖ్య కాస్త ఎక్కువగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రెండిట్లో పోషకాలు అన్నీ సమానంగానే ఉన్నా.. నానబెట్టిన గింజలతో లాభం కాస్త ఎక్కువగానే ఉంటుందని తెలిపారు. డ్రై ఫ్రూట్స్ ఇవి ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో మనందరికీ తెలిసిందే.. ఐతే ఈ గింజలను నానబెట్టుకుని తింటే ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు రెట్టింపవుతాయంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాము. బాదం పప్పులను నానబెట్టి తింటే మన శరీరానికి పోషకాలను గ్రహించే శక్తిని కలిగిస్తాయి. గుమ్మడి గింజలను రాత్రంతా నానబెట్టుకుని తింటే అందులోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి అందుతాయి. నానబెట్టిన డ్రై ఫ్రూట్స్‌ను తీసుకోవడం వల్ల శరీరం వేగంగా పోషకాలను గ్రహిస్తుందని నిపుణులు అంటున్నారు. నివేదిక ప్రకారం.. ఇంకా పచ్చి వాటితో పోలిస్తే నానబెట్టిన గింజలు తీసుకోవడం వల్ల తేలికగా జీర్ణం అవుతాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా గ్యాస్, అజీర్తి సమస్యలు దరిచేరవని అంటున్నారు. రాత్రంతా నీళ్లలో నానబెట్టిన నట్స్?లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీటితో ఆక్సిడేటివ్ స్ట్రెస్ కూడా తగ్గుతుందని వివరిస్తున్నారు. సాధారణ గింజల కంటే నానబెట్టిన గింజల్లో కేలరీల సంఖ్య కాస్త ఎక్కువగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రెండిట్లో పోషకాలు అన్నీ సమానంగానే ఉన్నా.. నానబెట్టిన గింజలతో లాభం కాస్త ఎక్కువగానే ఉంటుందని తెలిపారు. నీళ్లను పీల్చుకున్న గింజల్లో రుచి ఎక్కువగానే ఉంటుందని అనేక అధ్యయనాల్లో తేలిందని పేర్కొన్నారు. బాదం, ఎండు ద్రాక్ష, వాల్?నట్, జీడిపప్పు, పిస్తా వంటి వాటిని నానబెట్టి తీసుకోవడమే ఉత్తమమని వివరిస్తున్నారు.

# షుగర్ ఉన్నవాళ్లు దొండకాయ తింటే ఏమౌతుందో తెలుసా..?



ఈ కూరగాయ తింటే తెలివితేటలు తగ్గిపోతాయని, బుద్ధి మందగిస్తుందని, మతిమరుపు వస్తుందని చాలా మంది భావిస్తుంటారు. అందుకే తల్లిదండ్రులు సైతం ఈ కూరగాయను పిల్లలకు పెట్టడానికి ఇష్టపడరు. అయితే ఇలాంటి అపోహలను నమ్మవద్దని పోషకాహార నిపుణులు అంటున్నారు. పైగా దొండకాయతో ఆరోగ్య ప్రయోజనాలు సైతం పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు. ఆయుర్వేదంలో కూడా దొండకు చాలా ప్రాధాన్యత ఉందని చెబుతున్నారు. అన్ని కూరగాల్లో దొండకాయ కూడా ఒకటి. కానీ, ఈ దొండ కాయ తినాలంటే మాత్రం చాలా మంది మూతి తిప్పేసుకుంటుంటారు..ఎందుకంటే.. ఈ కూరగాయ తింటే తెలివితేటలు తగ్గిపోతాయని, బుద్ధి మందగిస్తుందని, మతిమరుపు వస్తుందని చాలా మంది భావిస్తుంటారు. అందుకే తల్లిదండ్రులు సైతం ఈ కూరగాయను పిల్లలకు పెట్టడానికి ఇష్టపడరు. అయితే ఇలాంటి అపోహలను నమ్మవద్దని పోషకాహార నిపుణులు అంటున్నారు. పైగా దొండకాయతో ఆరోగ్య ప్రయోజనాలు సైతం పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు. ఆయుర్వేదంలో కూడా దొండకు చాలా ప్రాధాన్యత ఉందని చెబుతున్నారు. దొండకాయలో ఫైబర్, విటమిన్ బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దొండకాయను మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ఇందులో యాంటీ-అడిపోజెనిక్ ఏజెంట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు వారానికి ఒకసారి దొండ తినడం లేదా దాని ఆకుల రసం తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతే కాదు బరువు తగ్గాలనుకునే వారికి దొండ కాయ తీసుకోవడం చాలా మంచిది. ఇందులో స్థూలకాయాన్ని నిరోధించే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే జీవక్రియ రేటును పెంచుతుంది. ఐరన్ లోపంతో బాధపడేవారు దొండ తినడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. అంతేకాదు.. దొండకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో థయామిన్ కూడా ఉంటుంది. దొండ కార్బోహైడ్రేట్లను గ్లూకోజ్‌గా కూడా మారుస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. ఇది అల్సర్, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. దొండ తింటే మగత, మెంటల్ రిటార్డేషన్ సమస్యలు వస్తాయని అంటుంటారు. నిజానికి, దొండ ఆహారంలో తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థను బలపరుస్తుందని, అల్జీమర్స్ వంటి లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

# ఖాళీ కడుపుతో వేప నీరు తాగితే శరీరంలో ఇన్ని మార్పులా..?




ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకుల నీటిని తీసుకోవటం వల్ల వైరల్, బ్యాక్టీరియా వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేత ఆకుల వేప రసంలో అనేక ఔషధ గుణాలు నిండివున్నాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని అధ్యయనంలో తేలింది. అంతేకాదు.. వేప గింజలలో ఒక క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది జుట్టు, చర్మానికి హాని కలిగించే పరాన్నజీవులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వేప ఒక ఔషధ మూలిక. ఆయుర్వేదంలో ఉపయోగించే ప్రసిద్ధ పదార్థాలలో వేప కూడా ఒకటి. ఆయుర్వేదంలో వేప చెట్టులోని ఆకులు, పండ్లు, నూనె, వేర్లు, బెరడు, వేప రసం వంటి ప్రతి భాగాన్ని ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. అయితే, వేప ఆకుల నీటితో కలిగే లాభాలు చాలా మందికి తెలియకపోవచ్చు..ఉదయం లేవగానే ఈ తాజా వేప రసాన్ని తాగడం వల్ల జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వేప నీరు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాము. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకుల నీటిని తీసుకోవటం వల్ల వైరల్, బ్యాక్టీరియా వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేత ఆకుల వేప రసంలో అనేక ఔషధ గుణాలు నిండివున్నాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని అధ్యయనంలో తేలింది. అంతేకాదు.. వేప గింజలలో ఒక క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది జుట్టు, చర్మానికి హాని కలిగించే పరాన్నజీవులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వేప ఆకు పదార్దాలు లేదా రసం గాయాలను నయం చేయడానికి దోహదపడతాయి. వేప పుల్లలతో దంతాలను తోముకుంటుంటే అది నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందుకోసం ఒక 10 తాజా లేత వేప ఆకులను తీసుకుని శుభ్రం చేసుకోవాలి.. వాటిని కావాల్సిన నీటిలో వేసుకుని 5 నిమిషాలు నానబెట్టి ఆ తర్వాత వాటిని వడగట్టుకుంటే వేప నీరు సిద్ధమవుతుంది.

# తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?



తమలపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తమలపాకు నీరు తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్ సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. తమలపాకు నీరు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. తమలపాకులతో తయారుచేసిన నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..? ఆయుర్వేదంలో తమలపాకు ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. తమలపాకులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఈ ఆకుల్లో విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రైబోఫ్లావిన్, కెరోటిన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తమలపాకులను నమలడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే, తమలపాకులను నీళ్లలో వేసి మరిగించి తీసుకోవడం వలన మన శరీరానికి మరింత మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తమలపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తమలపాకు నీరు తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్ సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. తమలపాకు నీరు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. తమలపాకులతో తయారుచేసిన నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి నియంత్రించబడుతుంది, ఇది మధుమేహ రోగులకు ప్రయోజనకరం. తమలపాకు నీరు శరీరాన్ని విషరహితం చేస్తుంది, చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. ఈ నీటిని తాగడం వల్ల కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది, దాని శోథ నిరోధక లక్షణాలు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. తమలపాకును వేడి నీటిలో మరిగించి తాగడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. తమలపాకులు నోటి నుండి దుర్వాసనను తొలగించడంలో సహాయపడతాయి, దంతాలను మెరిసేలా చేస్తాయి.

# వెల్లుల్లి ఖాళీ కడుపుతో తినండి..
## డయాబెటిస్ సహా ఈ వ్యాధులన్నీ పరార్..!



వెల్లుల్లి పేరు వినగానే మనకు తెల్లటి తొక్కతో కూడిన బలమైన వాసన, రుచి కలిగిన మసాలా దినుసులు గుర్తుకు వస్తాయి. వెల్లుల్లిని శతాబ్దాలుగా భారతీయ వంటకాలలో ఉపయోగిస్తున్నారు. కానీ, వెల్లుల్లి రుచితో పాటు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా. ఆయుర్వేదంలో వెల్లుల్లిని శక్తివంతమైన ఔషధంగా పరిగణిస్తారు. ఇది శరీరాన్ని లోపలి నుండి ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా మీరు దీన్ని పచ్చిగా, ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చునని చెబుతున్నారు. పచ్చి వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గిస్తుంది. బిపిని నియంత్రిస్తుంది. వెల్లుల్లిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, సల్ఫర్ సమ్మేళనాలు గుండెను బలపరుస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గిస్తుంది. బిపిని నియంత్రిస్తుంది. వెల్లుల్లిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, సల్ఫర్ సమ్మేళనాలు గుండెను బలపరుస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీర రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. ఇందులో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు శరీరానికి వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. ఇది జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. పచ్చి వెల్లుల్లి కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇది కడుపులో గ్యాస్, ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల శరీరంలోని విష వ్యర్థాలు తొలగిపోతాయి. పచ్చి వెల్లుల్లి మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనం ఇన్సులిన్‌ను నియంత్రిస్తుంది. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది. ఇది కేలరీలను బర్న్ చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. వెల్లుల్లి తినడం వల్ల ఆకలిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది అతిగా తినే అలవాటును తగ్గిస్తుంది. బరువును నిర్వహిస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరం లోపలి నుండి విషాన్ని తొలగిస్తుంది. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరం నుండి హానికరమైన రసాయనాలను తొలగిస్తాయి. కణాలు దెబ్బతినకుండా నిరోధిస్తాయి. తద్వారా వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి.

# విదర్భకు ఆధిక్యత



హర్ష్ దూబే రాణించడంతో సహా కేరళపై విదర్భ జట్టు కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత సంపాదించింది. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 379 పరుగులు చేయగా.. మూడోరోజు కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌటైంది. దీంతో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 37 పరుగుల ఆధిక్యతను సంపాదించింది. కేరళ ఇన్నింగ్స్‌కు ఆదిత్య సర్వటే(79), కెప్టెన్ సచిన్ బేబి(98) తృటిలో సెంచరీ మిస్ చేసుకోగా.. అహ్మద్ ఇమ్రాన్ (37), సల్మాన్ నిజర్ (21), మహ్మద్ అజారుద్దీన్ (34), జలజ్ సక్సేనాతో (28) కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పారు. సచిన్ క్రీజ్‌లో ఉన్నంతసేపు కేరళ విదర్భ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌ను దాటేసేలా కనిపించింది. అయితే సచిన్ సెంచరీ ముందు అనవసర షాట్ ఆడి జట్టును కూడా ఇరకాటంలో పడేశాడు. సచిన్ ఔటయ్యాక కేరళ ఇన్నింగ్స్ ఒక్కసారిగా గతి తప్పింది. 18 పరుగుల వ్యవధిలో చివరి 3 వికెట్లు కోల్పోయింది. పార్థ్ రేఖడే సచిన్ సహా జలజ్ సక్సేనా, ఏడెన్ యపిల్ టామ్ వికెట్లు తీశాడు. ఈ ఇన్నింగ్స్‌లో హర్ష్ మూడు వికెట్లు తీశాడు. కీలకమైన ఆదిత్య సర్వటే, సల్మాన్ నిజర్, ఎండీ నిధీశ్ వికెట్లు పడగొట్టాడు. విదర్భ ఎడమచేతి వాటం స్పిన్నర్ హర్ష్ దూబే రంజీట్రోఫీలో ఒక రికార్డును తన పేర లిఖించుకున్నాడు. ఓ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు(69 వికెట్లు) తీసిన బౌలర్‌గా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. గతంలో ఈ రికార్డు బీహార్ బౌలర్ అషుతోష్ అమన్ పేరిట ఉండింది. అమన్ 2018-19 ఎడిషన్‌లో 68 వికెట్లు తీశాడు. ప్రస్తుత రంజీ ఎడిషన్ (2024-25) ఫైనల్లో కేరళతో జరుగుతున్న మ్యాచ్‌లో హర్ష్, అమన్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ ఎడిషన్‌లో హర్ష్ 19 ఇన్నింగ్స్‌ల్లో 16 సగటున 69 వికెట్లు తీశాడు.

## టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు..సెమీస్ చేరే జట్టుపై ఉత్కంఠ




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా 11వ మ్యాచ్ నేడు దక్షిణాఫ్రికా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతోంది. ఈ క్రమంలో టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేయనుంది. ఈ మ్యాచ్ కరాచీలోని నేషనల్ స్టేడియంలో జరుగుతోంది. రెండు జట్లు చెరో రెండు మ్యాచ్‌లు ఆడాయి. దక్షిణాఫ్రికా ఒక మ్యాచ్ గెలిచింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ జట్టు తమ తొలి విజయం కోసం చూస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా 11వ మ్యాచ్ కరాచీలోని నేషనల్ స్టేడియంలో దక్షిణాఫ్రికా %జం% ఇంగ్లాండ్ మధ్య జరుగుతోంది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. గాయం కారణంగా మార్క్ వుడ్ ఆడటం లేదు. అతనికి మోకాలికి గాయం అయింది. ఈ మ్యాచ్ కరాచీలోని నేషనల్ స్టేడియంలో జరుగుతోంది. రెండు జట్లు చెరో రెండు మ్యాచ్‌లు ఆడాయి. దక్షిణాఫ్రికా ఒక మ్యాచ్ గెలిచింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ జట్టు తమ తొలి విజయం కోసం చూస్తోంది. దక్షిణాఫ్రికా చివరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. కానీ, ఈ మ్యాచ్ గెలవడం ద్వారా సౌతాఫ్రికా జట్టు సెమీ-ఫైనల్స్‌లో తన స్థానాన్ని భద్రపరుచుకుంటుంది. మరోవైపు, మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఓడి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన ఇంగ్లీష్ జట్టు, విజయంతో ముగించాలని కోరుకుంటోంది. ఇంగ్లాండ్ భారీ తేడాతో గెలిస్తే ఆఫ్ఘనిస్తాన్‌ను సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది.

## మౌనం వీడిన ఆస్ట్రేలియా స్టార్ పేసర్..



మిచెల్ స్టార్క్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి వైదొలగడంపై స్పందించాడు. అతని ప్రాధాన్యత టెస్ట్ క్రికెట్ అని, లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి పూర్తిగా ఫిట్‌గా ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించాడు. ఆస్ట్రేలియా కొత్త బౌలర్లతో టోర్నమెంట్‌లో ముందుకు సాగుతుండగా, స్టార్క్ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఐపీఎల్ 2025లో ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. లార్డ్స్ టెస్ట్ ఫైనల్‌ను గెలవడం తమ ప్రధాన లక్ష్యమని స్టార్క్ పేర్కొన్నాడు. మిచెల్ స్టార్క్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుండి వైదొలగడంపై తన మౌనాన్ని వీడాడు. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియా ప్రాథమిక జట్టులో స్టార్క్ పేరు పొందినప్పటికీ, తుది జాబితాలో అతని పేరు లేకపోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయానికి గల కారణాన్ని స్వయంగా స్టార్క్ వెల్లడించాడు. టెస్ట్ క్రికెట్ తన ప్రాధాన్యత అని, ప్రత్యేకంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం పూర్తిగా ఫిట్‌గా ఉండాలని కోరుకున్నాడని పేర్కొన్నాడు. శ్రీలంక పర్యటనలో గాయంతో ఇబ్బంది పడిన స్టార్క్, తన శరీరాన్ని పూర్తిగా కోలుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నానని వివరించాడు.స్టార్క్ మాట్లాడుతూ, "కొన్ని వ్యక్తిగత కారణాలు, కొన్ని శారీరక సమస్యలు ఉన్నాయి. టెస్ట్ సిరీస్ సమయంలో నాకు కొంత చీలమండ నొప్పి వచ్చింది. మా ముందున్న టెస్ట్ ఫైనల్, వెస్టిండీస్ టూర్, అలాగే కొంత ఐపీఎల్ క్రికెట్ కూడా ఉంది. కానీ నా ప్రాధాన్యత టెస్ట్ ఫైనల్. నా శరీరాన్ని సరైన స్థితిలో ఉంచుకోవాలి, తద్వారా రెండు నెలల క్రికెట్ ఆడిన తర్వాత టెస్ట్ ఫైనల్‌కు సిద్ధంగా ఉండగలను" అని చెప్పాడు.స్టార్క్ లేకున్నా, ఆస్ట్రేలియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తమ ప్రదర్శనను శక్తివంతంగా కొనసాగించింది. ఇంగ్లాండ్‌పై విజయం సాధించడంతో పాటు, కొత్త ఆటగాళ్లు స్పెన్సర్ జాన్సన్, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్ వంటి వారు అదరగొట్టారు. అయితే, టోర్నమెంట్ నాకౌట్ దశకు చేరేందుకు చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఓడించాల్సిన అవసరం ఉంది. కానీ వర్షం కారణంగా ఆ మ్యాచ్ నిలిచిపోవడంతో ఆస్ట్రేలియా సెమీఫైనల్ కు చేరుకుంది. స్టార్క్ ఐపీఎల్‌లో తిరిగి ప్రవేశించనున్న విషయం కూడా క్రికెట్ అభిమానులకు ఆసక్తికరమైన విషయం. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అతను ఐపీఎల్ 2025లో ఆడనున్నాడు. అదే సమయంలో, జూన్‌లో లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, కరేబియన్‌లో జరిగే మూడు టెస్ట్‌ల పర్యటనలతో ఆస్ట్రేలియా బిజీ షెడ్యూల్‌ను ఎదుర్కోనుంది. పాట్ కమ్మిన్స్, జోష్ హాజెల్‌వుడ్, స్టార్క్ లార్డ్స్ టెస్ట్ ఫైనల్ కోసం పూర్తి ఫిట్‌నెస్‌తో అందుబాటులో ఉంటారని ఆస్ట్రేలియా ఆశిస్తోంది.

## సెమీస్ మ్యాచ్..ఆస్ట్రేలియాకు కీలక ఆటగాడు దూరం



ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ వర్షార్పణం అయినప్పటికీ.. ఆస్ట్రేలియా సెమీస్‌కు అర్హత సాధించింది. అయితే సెమీ ఫైనల్‌కి ముందు ఆస్ట్రేలియాకు ఊహించని షాక్ తగిలింది. ఆసీస్ ఆల్ రౌండర్ మ్యాథ్యూ షార్ట్ పలు గాయాలతో సెమీస్ మ్యాచ్‌కి దూరం అయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో షార్ట్ జట్టుకు మంచి ఆరంభాన్ని అందించాడు. 66 బంతుల్లో 63 పరుగులు చేశాడు. ఇప్పుడు అతను జట్టుకు దూరం కావడం ఆసీస్‌కు పెద్ద దెబ్బే అని చెప్పుకోవచ్చు. ఆఫ్ఘాన్‌తో జరిగే మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అతనికి గాయం అయింది. దీంతో ఆ తర్వాత కాస్త ఇబ్బంది పడుతూనే బ్యాటింగ్‌కి వచ్చాడు. 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సుతో 20 పరుగులు చేసి ఔటయ్యాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ మాట్లాడుతూ.. "అతను సరిగ్గా కదలడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నాడు. అయితే సెమీస్ మ్యాచ్‌లకు ఇంకా సమయం ఉంది.. అప్పటివరకూ అతను కోలుకుంటాడని అనుకుంటున్నా" అని పేర్కొన్నాడు. అయితే షార్ట్ ఈ మ్యాచ్‌కి దూరం అయితే.. అతని స్థానంలో జేక్ ఫ్రెజర్ మెక్‌గ్రక్ కానీ, ఆరోన్ హార్డీని కానీ జట్టులోకి తీసుకొనే అవకాశం ఉంది.

## కివీస్ తో మ్యాచ్..ఏడు రికార్డులు కోహ్లీ ఖాతాలో..?



హైదరాబాద్: ఛాంపియన్ ట్రోఫీలో పాక్ జట్టుపై విరాట్ కోహ్లీ సెంచరీతో చేయడంతో టీమిండియా ఘన విజయం సాధించింది. దీంతో విరాట్ కోహ్లీ 51 సెంచరీలు పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. గతంలో సచిన్ టెండూల్కర్ 49 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ పలు రికార్డు సృష్టించి రికార్డుల రారాజుగా పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం విరాట్ ముందు ఏడు రికార్డులు ఉన్నాయి. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో ఆ రికార్డులు బద్దలు కొట్టే అవకాశం ఉంది. ఛాంపియన్ ట్రోఫీలో టీమిండియా తరపున విరాట్ 15 ఇన్నింగ్స్‌లలో 651 పరుగులు చేశాడు. కానీ శిఖర్ ధావన్ పది ఇన్నింగ్స్‌లలో 701 పరుగులతో తొలి స్థానంలో ఉండగా రెండో స్థానంలో సౌరవ్ గంగూలీ (665) ఉన్నాడు. కోహ్లీ 51 పరుగులు చేస్తే చరిత్ర సృష్టిస్తాడు. ఛాంపియన్ ట్రోఫీలో వెస్టిండీస్ ఆటగాడు క్రిస్ గేల్ 791 పరుగులతో తొలి స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్, సెమీ ఫైనల్ మ్యాచ్ లలో విరాట్ 142 పరుగులు చేస్తే మరో రికార్డును తన ఖాతాలో వేసుకోవచ్చు. వన్డేలలో న్యూజిలాండ్‌పై సచిన్ 42 ఇన్నింగ్స్‌లలో 1750 పరుగులు చేసి తొలి స్థానంలో ఉండగా విరాట్ 31 ఇన్నింగ్స్‌లలో 1645 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌పై ఆరు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్లు విరాట్, వీరేంద్ర సెహ్వాగ్, రికీ పాంటింగ్‌లు ఉన్నారు. కివీస్‌పై ఒక్క సెంచరీ చేస్తే ఆ జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన రికార్డు కొల్లగొడుతాడు. ఛాంపియన్ ట్రోఫీలో 6 హాఫ్ సెంచరీలతో శిఖర్ ధావన్, సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రావిడ్ తొలి స్థానంలో ఉన్నారు. వరల్డ్ కప్‌లో 23 అర్ధ శతకాలతో విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ ఫస్ట్ పొజిషన్‌లో ఉన్నారు. ఛాంపియన్ ట్రోఫీ, వరల్డ్ కప్‌లో కలిసి 29 హాఫ్ సెంచరీలతో విరాట్ రికార్డులోకి కెక్కాడు. విరాట్ కోహ్లీ తక్కువ ఇన్నింగ్స్(299) 14000 పరుగులు చేసి రికార్డు నెలకొల్పాడు. సచిన్ టెండూల్కర్ 463 ఇన్నింగ్స్‌లలో 18, 426 పరుగులు, కుమార్ సంగక్కర్ 404 ఇన్నింగ్స్‌లలో 14,234, విరాట్ కోహ్లీ 299 ఇన్నింగ్స్‌లలో 14085 పరుగులు చేశాడు. టీమిండియా తరుపున విరాట్ కోహ్లీ 158 క్యాచ్‌లు పట్టి తొలి స్థానంలో ఉండగా రెండో స్థానంలో అజాహరుద్దీన్ 156తో ఉన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా మహేల జయవర్ధన్ 218 క్యాచ్‌లతో తొలి స్థానంలో వరసగా రికీ పాంటింగ్(160), విరాట్ కోహ్లీ(158)లు ఉన్నారు.

## రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానిగా నవీన్ పోలిశెట్టి



లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాలో చిన్న కేరెక్టర్ వేసి ఆ తర్వాత తన నటనతో కథానాయకుడి స్థాయికి ఎదిగి, అనుష్క కాంబినేషన్‌లో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి పేరుతో సినిమా చేసి సక్సెస్ సాధించుకున్నారు. కొంత గ్యాప్ తీసుకున్న ఆయన తాజాగా అనగనగా రాజు అనే పేరుతో సినిమా చేస్తున్నారు. కాగా, ఈ సినిమా ఫిబ్రవరి 24న నవీన్ పోలిశెట్టి తో కొన్ని సీన్స్ పాలకొల్లులోని గీత అన్నపూర్ణ థియేటర్ లో షఉట్ చేశారు. ఆ థియేటర్‌లో బాహుబలి సినిమా ప్రదర్శన జరుగుతుంది. ఆ సినిమా చూడడానికి థియేటర్ కు వస్తారు. అనంతరం సినిమా చూశాక బయటకు వచ్చి ఊరేగింపుగా సూపర్ డూపర్ హిట్ అంటూ అభిమానుల మధ్య కేరింతలు వేస్తారు. రాజమండ్రి లో 15 రోజుల షూటింగ్ చేసాక తిరిగి హైదరాబాద్‌లో షుటింగ్ చేయనున్నారు. ఈ సినిమాకు తమిళ దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ కు వీరాభిమానిగా నవీన్ పోలిశెట్టి నటిస్తున్నారు. ఒక అభిమాని తను ఏదైనా చేయాలనుకుంటే హీరోను స్ఫూర్తిగా తీసుకుని ఎలా చేశాడనే పాయింట్ తో ఈ సినిమా వుంటుందని వార్తలు వినిపిస్తున్నాయి.

## ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్



డిఫరెంట్ మూవీస్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న హీరో శ్రీవిష్ణు ఇప్పుడు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌తో అలరించబోతున్నారు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని రమ్య గుణ్ణం సమర్పణలో లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మిస్తున్నారు. రెబా జాన్ హీరోయిన్. సామజవరగమన తర్వాత శ్రీవిష్ణు, రెబా జాన్ కలయికలో రాబోతున్న చిత్రమిది. శుక్రవారం హీరో శ్రీవిష్ణు పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. టైటిల్ టీజర్‌ను గమనిస్తే వాయిస్ ఓవర్‌లో 'గేమ్ ఓవర్ జయ్' అని వినిపిస్తోంది. శ్రీవిష్ణు ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించిన ఫ్లాష్ కట్స్‌ను చూడొచ్చు. చాలా ఫాస్ట్‌గా చూపించిన ఈ గ్లింప్స్‌లో చిత్రంలోని నటీనటులతో పాటు శ్రీవిష్ణుని ఇన్వెస్టిగేటర్‌గా, ఖైదీగా చూడొచ్చు. చివరలో 'నేను చెప్పే వరకు గేమ్ ఫినిష్ కాదు' అంటూ శ్రీవిష్ణు చెప్పే డైలాగ్ వస్తుంది. ఈ టైటిల్ టీజర్ ఆసక్తిని రేకెత్తిస్తూ 'మృత్యుంజయ్' అని సినిమా టైటిల్‌ను తెలియజేశారు. 'మృత్యుంజయ్' సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హీరో శ్రీ విష్ణు పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా ప్రకటించారు. కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా సుమంత్ నాయుడు.జి నిర్మిస్తారు. హేమ, షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు.జి, రామాచారి.ఎం సహ నిర్మాతలు. అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమా స్టయిల్ అండ్ టోన్‌ని సెట్ చేసింది.